TS-20-0147370

# మన మాట

TELANAGANA సంపుటి 7 సంచిక 197

ప్రతి పదం ప్రజల పక్షం

శుక్రవారం । 19 డిసెంబర్ । 2025 । పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# అందరి చూపు వెంకటేష్ గౌడ్ పైనే

**పాతికేళ్ల ప్రస్థానం**
**అంతా జనంతోనే మమేకం**
**ప్రతీ అక్షరం ప్రజలకోసం**
**సంధించిన ఆయుధం**






కొందరికి పరిచయాలు అవసరం ఉండవు. వారు చేసే పనులే వారికి ఓ గుర్తింపును తెచ్చేస్తాయి.వారు వేసే అడుగులే వారికి పరిచయాలను పెంచేస్తాయి. అనుక్షణం చుట్టూరా ఉన్న సమాజాన్ని స్పృశిస్తూ..అందులోని ప్రజల జీవితాలు తడుముతూ. .ఆ జీవితాల్లోని కష్టాలను తెలుసుకుంటూ..వారి కన్నీరు తుడుస్తూ.. వారి తరపున అక్షరాలతో పోరాటాలు చేస్తూ పోవడమే జీవిత లక్ష్యంగా ఉండే వారు చాలా అరుదు గా ఉంటారు. అందుకే వారు జనానికి చాలా దగ్గరి చుట్టంలా వారి మనసుల్లో పదిలంగా నిక్షిప్తమైపోయిన జ్ఞాపకంలా ఉంచేసుకుంటారు. అటువంటి అరుదైన కలం కార్మికుడు రంగు వెంకటేష్ గౌడ్. ఒకటా రెండా? పాతికేళ్లుగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ వచ్చారు వెంకటేష్ గౌడ్. రాజకీయ నేతలు , అధికారంలో ఉన్న మంత్రులు మాట్లాడిన మాటల ను ప్రజలకు చేరవేయడమే తన పని అని ఎన్నడూ అను కోలేదు వెంకటేష్. ఎవ్వరికీ అక్కర్లేని..సూర్యుడు కూడా తొంగి చూడని మురికివాడలు దుర్భర జీవితాలకు నెలవులైన బస్తీల్లో జనం ఎలా బతుకుతున్నారు? వారు ఎంత నరకయాతన పడుతున్నారు? పూట గడవడం కష్టమయ్యే వారి జీవితాల్లో ఎన్నడూ చీకట్లే ఎందుకుంటాయి? ఈ చీకట్ల వెనుక ఏ పెద్దల కుట్ర ఉంది? ఆ పెద్దల మనసుల్లో ఏ దుర్మార్గ అజెండా ఉంది? పేదల



జీవితాలనే కాదు వారి కలలను కూడా దోచుకునే దొరలు ఎందుకని అంత నిర్లాక్షిణ్యంగా ఉంటున్నారు? ఇలాంటి ప్రశ్నలన్నిం టినీ తనకు తానే వేసుకుంటారు వెంకటేష్ గౌడ్. ఆ ప్రశ్నలకు తానే సమాధానాలు వెతు కుతారు. ఆ వెతుకులాటలోనే జనం కోసం జనం తరపున అక్షరాలతో ఎన్నో పోరా టాలు చేస్తూ వచ్చారు. మట్టి మనుషుల కష్టా లు..కడగండ్ల గురించి న ప్రత్యేక కథనాలు పాతికేళ్ల ప్రస్థానంలో ఎన్నో రాశారు. అవి ఎవరినో మెప్పించడానికి కాదు. ఇంకెవరినో మురిపించడానికి కాదు. తన గుండెల్లో రగిలే జ్వాలకు జవాబు చెప్పుకోడానికే.



## సమస్యలపై కతలు రాస్తే సరిపోతుందా?

### పేదల కష్టాలు తీర్చే దిశగా మనిషిగా ప్రయత్నం చేయాల్సిన అవసరం లేదా?

మురికి వాడల్లో ప్రజలకు ఎలాంటి సదుపాయాలు లేవు. బతుకులు పరమ దారుణంగా ఉన్నాయి. తాగేందుకు నీళ్లులేవు. వీధి దీపాలు లేవు. కుక్కలు, పందులతో పాటే పేద బస్తీల్లో నిరుపేదలూ జీవిస్తున్నారు. వారిని ఎవరూ పట్టించుకోరు. అలా అని కలం కార్మికుడిగా పత్రికల్లో కథలు రాసేస్తే చాలని చాలా మంది అనుకుంటారు. కానీ వెంకటేష్ గౌడ్ ఆ కేటగిరీ కాదు. సమస్యలపై వార్త రాశాం. అదిరింది. కానీ అధికారులు పట్టించుకోలేదు. పాలకులు అటు వైపు చూడలేదు. అపుడు రాసిన వార్తకు పరమార్థం ఎంటి? దాని





వల్ల ఒరిగేదేంటి? అని ఆలోచించే రకం వెంకటేష్ గౌడ్. అందుకే ముందుగా జర్నలిస్టుగా ప్రజాసమస్యలను దగ్గరగా అర్థం చేసుకుంటారు. వాటిని సమర్థవంతంగా కథనాలుగా మలుస్తాడు. వాటిని అధికారులు, పాలకుల దృష్టికి చేరేలా చేస్తాడు. అప్పటికీ ఎవరూ పట్టించుకోక పోతే.. ప్లాన్ బి ఉండనే ఉంది. అధికారుల దగ్గరకు నేరుగా వెళ్లి ఒక పౌరుడిగా బస్తీల్లో ప్రజల సమస్యలను ఏకరవు పెడతారు. వాటిని పై అధికారుల దగ్గర కూర్చుని తక్షణమే పరిష్కరించాలని ఒత్తిడి తెస్తాడు. మంచి మనసుండే అధికారులయితే బతిమాలి బామాలి పేదల తరఫున వకాల్తా పుచ్చుకుని సమస్య పరిష్కారం కోసం ప్రాకులాడతాడు. ఇలా వెంకటేష్ గౌడ్ ఈ పాతికేళ్లల్లో పరిష్కరించిన సమస్యలు కొల్లలు. ఆయన వెలిగించిన దీపాలకు కొదవే లేదు.





